మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం)లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ సంతోష్ సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గద్వాల తహశీల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అఖిల పక్ష నాయకులతో జిల్లా కలెక్టర్ సంతోష్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

మీరే రోల్ మోడల్స్

- మయూరి బ్రాండ్‌ను విస్తరిస్తాం
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- ఎమ్మెల్యే సొంత నిధులతో మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యక్రమం
- 224 మంది శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు, హాజరైన కలెక్టర్, ఎస్పీ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మీరే మహబూబ్ నగర్ రోల్ మోడల్స్, మీరు శక్తికి ప్రతి రూపం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలులో భాగంగా ఎమ్మెల్యే తన సొంత నిధులతో అందించిన వృత్తి నైపుణ్య శిక్షణను మొదటి బ్యాచ్‌లో 224 మంది మహిళలు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడుకోలు సమావేశానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డి. జానకీ, ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి లక్ష్మివ్ర సన్నతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక కార్యక్రమాన్ని మొదలు పెడితే ముందు కుటుంబానికి, ఆ తర్వాత సమాజానికి ఉపయోగపడుతుందనే ఒక మంచి ఆలోచన, సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే మీలో దాగిన ట్యాలెంట్‌ను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగిందన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కూడా అదే అని ఆయన స్పష్టం చేశారు. మహిళలు బాగుంటేనే కుటుంబం సైతం బాగుంటుందని, కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుందన్నారు. మహబూబ్ నగర్‌లో టాలెంట్‌కు కొదవే లేదని మీరు నిరూపించారని ఆయన అన్నారు. మయూరి అనే బ్రాండ్‌ను మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా విస్తరిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మీరు ఎంత ఎత్తుకు ఎదగాలనుకొన్నా అందుకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఎదగాలనే ఆశ ఆకాంక్ష మీలో నిండుగా ఉండాలని ,మిమ్మల్ని చూసి మరికొందరు స్ఫూర్తిని పొందాలన్నారు. ఎమ్మెల్యే ఎంతో శ్రమకోర్చి తన సొంత నిధులతో మన మహబూబ్‌నగర్‌లోని మహిళల కోసం ఏర్పాటు చేసిన ఈ నవరత్నాలు శిక్షణ సెంటర్‌లో శిక్షణ పొందిన మీరంతా కూడా మంచి స్థితిలో చేరుకోవాలన్నారు. మీరు ఎంచుకున్న, నేర్చుకున్న ట్రేడ్ గురించి పూర్తిగా అవగాహన కలిగి ముందుకు పోవాలని, మీరు ఏది మొదలు పెట్టినా అది డిమాండ్ ఉండేటట్లు చూసుకోవాలి అని, బ్యాంకుద్వారా రుణాలు పొంది మీరు స్థాపించే పరిశ్రమ మంచి పేరు తీసుకురావాలని

-4లో..

హాజరైన అధికారులు, మహిళలు

సర్వే చేయిస్తాం..బోగస్ ఏరేస్తాం

- నిజమైన నిర్వాసితులకు న్యాయం చేస్తాం..
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రూ.42 కోట్లు ఖాతాల్లో పడ్డాయి
- తాజాగా మరో రూ.71 కోట్లు కలెక్టర్ ఖాతాలోకి వచ్చాయి
- జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ఉదండాపూర్‌లో తప్పకుండా సర్వే జరుగుతుంది. అందులో బోగస్ లబ్దిదారులను ఏరివేసి నిజమైన నిర్వాసితులందరికీ న్యాయం చేయడం కూడా జరుగుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో సర్వే పూర్తి కాగా ఉదండాపూర్‌లో సర్వే జరిగితే తమ దొంగతనం బయటపడుతుందని బీఆర్ఎస్ నాయకులే సర్వే జరగనివ్వకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. జడ్చర్లలో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పించిన అనంతరం తనను కలిసిన కొందరు మీడియా ప్రతినిధులతో అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ, ఉదండాపూర్‌లో నివాసం ఉన్నట్లుగా గతంలో 1005 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అయితే వాస్తవానికి అందులో 570 మంది మాత్రమే ఉదండాపూర్‌లో నివాసం ఉంటున్న నిర్వాసితులు కాగా మిగిలిన వారందరూ బీఆర్ఎస్ నేతలు చేర్చిన బోగస్ లబ్దిదారులని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అసలైన లబ్దిదారులతో పాటుగా బోగస్ లబ్దిదారులకు కూడా ప్రభుత్వం నుంచి ఇళ్లు పరిహారాలు ఇప్పించాలని బీఆర్ఎస్ నేతలు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వారి పాచిక పారలేదన్నారు. ప్రస్తుతం వల్లూరు గ్రామంలోనూ, ఇతర తాండాల్లోనూ సర్వే పనులు పూర్తి కాగా ఉదండాపూర్ లో మాత్రం సర్వే జరగనివ్వకుండా అడ్డుకుంటున్నారని చెప్పారు. ఉదండాపూర్ లో సర్వే జరిగితే తమ దొంగతనం బయటపడుతుందనే భయంతోనే బీఆర్ఎస్ నేతలు సర్వే జరగనివ్వకుండా అడ్డుకుంటున్నారని అనిరుధ్ రెడ్డి దుయ్యబట్టారు. తమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రూ.42 కోట్ల తాండాలకు చెందిన నిర్వాసితుల ఖాతాల్లోకి జమ కావడం జరిగిందని గుర్తు చేసారు. ఇది కాకుండా రెండు రోజుల క్రితమే దీనికి సంబంధించి మరో రూ.71 కోట్లు జిల్లా కలెక్టర్ ఖాతాలోకి వచ్చాయని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. వల్లూరు, ఉదండాపూర్ గ్రామాలకు అవార్డు పాసైతే ఆరు నెలల లోపుగా వారికి రావాల్సిన నిధులన్నీ తాను తీసుకువస్తానని హామీ ఇచ్చారు. నిర్వాసితులకు పరిహారం పెంపు విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి కూడా ఈ సమస్య వెళ్లిందన్నారు. తాను అధికార పక్షానికి చెందిన శాసన సభ్యుడినప్పటికీ ఎప్పుడు కూడా నిర్వాసితుల పక్షమే ఉంటానని అనిరుధ్ రెడ్డి మరోసారి స్పష్టం చేసారు.

మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

నీలకంఠుడి ఆశీర్వాదంతో నియోజకవర్గం

సస్యశ్యామలంగా ఉండాలి

- మాలాధారణ మనుషులలోని దైవచింతనను పెంపొందిస్తుంది
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : మాలాధారణ వ్రత దీక్ష కార్యక్రమం మనుషులలోని దుర్గుణాలను దూరం చేసి దైవచింతనను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని చింతల హనుమాన్ శివాలయంలో నిర్వహించిన శివ స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ నీలకంఠేశ్వరుని ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో సస్యశ్యామలంగా, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇరుముడి మహోత్సవ కార్యక్రమం నిర్వాహకులకు 50 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మాలాధారణ గురుస్వాములు, శివ స్వాములు పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శివ స్వాములతో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

ఫర్నిచర్ షాప్ దగ్ధం..పరిశీలించిన ఎమ్మెల్యే: వనపర్తి పట్టణం 22వ వార్డు బాలాజీ నగర్ కు చెందిన జీవన్‌రావు ఫర్నిచర్ షాపు ప్రమాదవశాత్తు కాలిపోయింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ ప్రమాదంలో షాప్‌లో ఉన్న సోఫాసెట్లు, కుర్చీలు,తలుపులు, దర్వాజాలు, డ్రెస్సింగ్ టేబుల్లు, టేబుల్ల తో పాటు గృహోపకరణానికి సంబంధించిన కట్టె ఫర్నిచర్, టేకు కట్టే ఇలాంటివి పూర్తిగా కాలిపోయాయని దాదాపు 80 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితుడు జీవన్‌రావు పేర్కొన్నారు.ఎమ్మెల్యే బాధితుడు మాట్లాడుతూ ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు అందేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని ఇలాంటి అజ్జయిర్ ఎప్పుడు వద్దని బాధితుడుని ఎమ్మెల్యే ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ సత్యం సాగర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, ఎల్‌పసి కృష్ణయ్య, బి కృష్ణ, నక్క రాములు, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

శివాజీ పోరాటం వల్లే హిందుత్వానికి ఊపిరి

4లో..

- పెద్ద రేవల్లి చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో ఎంపీ డికె అరుణ
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో కలిసి శివాజీ విగ్రహావిష్కరణ
- శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎంపీ డికె అరుణ, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- జై భవాని.. వీర శివాజీ నినాదాలతో హోరెత్తిన పెద్దరేవల్లి పుర వీధులు

రేపు పేటకు సీఎం

- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీలు

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 21న నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయడానికి వస్తున్న సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, నారాయణ పేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికా రెడ్డి, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సింగారం చౌరస్తాలో నూతన పెట్రోల్ బంక్‌ను, హెలిప్యాడ్ స్థలాన్ని,అప్పక్‌పల్లి వద్ద సభా స్థలాన్ని పరిశీలించారు. ఆయా స్థలాల్లో పనులు చేయిస్తున్న అధికారులకు కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీసలహాలు, సూచనలు ఇచ్చారు. సభా స్థలి వద్ద 12 స్టాళ్లను ఏర్పాటు చేసే విషయమై వారు చర్చించారు. వేదికకు ఎటువైపు స్టాళ్లను ఏర్పాటు చేయాలనేది వేదిక స్థలాన్నిబట్టినిర్ణయం తీసుకుందామన్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మెడికల్ కళాశాలకు వెళ్ళి అక్కడ ఏర్పాటు చేసే శిలా ఫలకాల గురించి ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌తో అక్కడి ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ట్రైనీ కలెక్టర్ గరిమానరుల,ఆర్డీవో రామచందర్‌నాయక్, గ్రంథాలయ సంస్థల వార్ల విజయకుమార్,మార్కెట్ చైర్మన్‌శివారెడ్డి, డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మహిళల సాధికారతే లక్ష్యం

- మహిళలని కోటీశ్వరులుగా చేయాలన్నది ధ్యేయం
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

బిజినేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుందని, ఈ పథకం ద్వారా మహిళలని కోటీశ్వరులుగా తయారు చేయాలన్నది లక్ష్యమని ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నూతన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకం ప్రవేశపెట్టి స్వయం ఉపాధి పథకాల ఏర్పాటుకు చేయూతనందిస్తోంది అన్నారు. మహిళలకు అనువైన, ఆర్థిక ఎదుగుదలకు దోహదపడే వివిధ చిరు వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక సాయాన్ని మంజూరు చేస్తోంది అని చెప్పారు. స్వయం సహాయ సంఘాల్లో (ఎహెచ్‌జీ) సభ్యులుగా ఉన్న మహిళలకు స్త్రీనిధి, బ్యాంక్ లింకేజీ ద్వారా రుణ సాయం అందించి, పెద్ద మొత్తంలో సబ్సిడీ ఇస్తూ తద్వారా వారు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు బాటలు వేస్తోంది అన్నారు. మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా ఇందిరామహిళా శక్తి పథకంలో పౌల్ట్రీ ఫామ్స్,నాటు కోళ్ల పెంపకం, క్యాంటీన్లు, మొబైల్ ఫిష్ మార్కెట్లు, మీసేవా కేంద్రాలు తదితర 20 రకాల యూనిట్లు అందుబాటు లోకి తెచ్చామన్నారు. స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకునే మహిళలు తమకు ఆసక్తి ఉన్న, నచ్చిన యూనిట్లను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించామన్నారు. ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతగానో దోహదపడే ఈ పథకాన్ని జిల్లా మహిళలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. మహిళలు మంచి ఆదాయం సంపాదించి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి, ఇతర మహిళలకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇందిరా క్రాంతి పథం అడిషనల్ డిఆర్‌డిఓ లక్ష్మినారాయణ,తహసిల్దార్ శ్రీరాములు,ఎంపీడీవో కథలప్ప, డిపిఎం నరసింహులు ఏపీఎం విజయ, ప్రభాకర్, మహిళా సంఘం అధ్యక్షురాలు తిరుపతమ్మ, మాజీ సర్పంచులు అవంతి శంకర్,గంగన మోని తిరుపతయ్య, అమృత్ రెడ్డి, రామ్ చందర్, గొర్ల అంజి, గోవింద్ నాయక్, ముక్తార్ పాషా, వాల్య నాయక్, నజీర్, కత్తె ఈశ్వర్, మల్లికార్జున్ , కృష్ణారెడ్డి, గోవా శేఖర్, భగవంత్ గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు నిర్మాణాలు చేపట్టాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెబ్బేరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై, మంజూరు పత్రాలు అందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. బుధవారం శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి, పెబ్బేరు మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. నాగసాని పల్లిలో 156 మంది లబ్ధిదారులు గ్రామ సభ ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక కాగా,ఈర్లదిన్నె గ్రామంలో 72 మంది లబ్ధిదారులు గ్రామ సభ ద్వారా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంపై పలు సూచనలు చేశారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై, మంజూరు పత్రాలు అందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసే సమయంలో పంచాయతీ కార్యదర్శి ఫోటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని, కాబట్టి స్థానిక పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించి వెంటనే నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణం ప్రారంభించిన తర్వాత దశల వారీగా నగదు లబ్ధిదారులకు అందుతుందని చెప్పారు. ఇల్లు నిర్మాణం ప్రారంభించిన తర్వాత అనుమతులు ఇతరత్రా వాటికోసం ఎవరైనా డబ్బులు కావాలని డిమాండ్ చేస్తే అధికారులకు తెలియజేయాలని, అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని చెప్పారు. 400 నుంచి 500 చదరపు అడుగులలో లబ్ధిదారులు తమకు నచ్చిన రీతిలో ఇంటిని నిర్మించుకోవచ్చు అని చెప్పారు. అన్ని మండల కేంద్రాల్లో రూ. 5 లక్షలతో నమూనాఇందిరమ్మ ఇంటిని నిర్మించడం జరుగుతుందని,లబ్ధిదారులు కూడా దానిని చూసి 5లక్షల లోపు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవచ్చని చెప్పారు. ఇంటి నిర్మాణం ప్రారంభించుకునే వారికి వెంటనే అనుమతులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఇక ఇల్లు కట్టుకునే వారు ఇసుక కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ట్రాన్స్పోర్ట్‌చార్జీలు భరించుకొని తహశీల్దార్ అనుమతితో ఉచితంగా ఇసుక పొందవచ్చు అని కలెక్టర్ లబ్ధిదారులకు చెప్పారు. కొత్తగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించే వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నగదు లబ్ధి చేకూరుతుందని, ఇది వరకే నిర్మించిన ఇళ్లను మరమ్మత్తులు చేయడం వంటివి చేసే వారికి వర్తించదని చెప్పారు. కలెక్టర్ రెండుగ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన పలువురు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించారు.నాగసాని పల్లి గ్రామంలో గోవిందమ్మ ఇంటి స్థలాన్ని, ఈర్లదిన్నె గ్రామంలో వరలక్ష్మమ్మ ఇంటి స్థలాన్ని పరిశీలించారు.శ్రీరంగాపూర్ తహశీల్దార్‌మురళి,పెబ్బేరు తహశీల్దార్ లక్ష్మి, పెబ్బేరు ఎంపీడీఓ రవీంద్ర, శ్రీరంగాపూర్ ఎంపీడీఓ, స్థానికపంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక గురించి గ్రామస్తులకు వివరించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఎంత స్థలంలో కట్టుకోవాలో లబ్ధిదారులకు చెప్పున్న కలెక్టర్

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో

కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ రాస్తారోకో

ఆత్మకూరు గాంధీ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి 2025-26 వార్షిక బడ్జెట్‌ను నిరసిస్తూ బుధవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు ఎస్.రాజు,ప్రసాద్ రాబర్ట్ తదితరులుమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి నటువంటి వార్షిక బడ్జెట్ కేవలం కార్పొరేషన్ అనుకూలంగా ఉందని దేశంలో 40 వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు కేవలం 86 వేల కోట్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా కార్పొరేట్ శక్తులకు ఆదాని అంబానీలకు రెండు లక్షల కోట్ల నిధులను సబ్సిడీ రూపంలో అందజేసి సామాన్య ప్రజలపై కనికరం చూపకుండా వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం దారుణమైన విషయమని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలకు ప్రత్యేకంగా వార్షికోత్సవం కేటాయించాలని మున్సిపల్ కేంద్రాల్లో సైతం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతకు ముందుగా వామపక్ష పార్టీల నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాస్తారోకో నిర్వహించడంతో గంటపాటు వాహనాలకు, రాకపోకలకు ఇబ్బందులు గురికావడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీలనాయకులు లక్ష్మినారాయణ శెట్టి,మోష భారతీయుడు సామేలు తదితరతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

21న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

అమరచింత, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 21న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు భారీగా గ్రామపంచాయతీ కార్మికులు తరలిరావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్ఎన్ రమేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయితీ కార్యాలయంలో పని చేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని అనేకమార్లు డిపిఒ, అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు. జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీలో ఐదు నుండి 8 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వేతనం లేక గ్రామపంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే ఈ నెల 21న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్న నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులు భారీగా తరలిరావాలని ఆయన కోరారు.

శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆత్మకూర్

నీలకంఠుడి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు

ఆత్మకూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణం లోని బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో బుధవారం రోజు శివ స్వాముల ఇరుముడి కార్యక్రమం శివనామ స్మరణతో మారుమ్రోగింది. ఆత్మకూర్ పట్టణం పరిసర ప్రాంతాల్లోని శివ స్వాములు పెద్ద ఎత్తున బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయంలోని నీలకంఠుడి దేవాలయంలో ప్రత్యేక పూజలునిర్వహించడం తరంశివ స్వాములకు ఇరుముడి కార్యక్రమం ఏర్పాటు చేశారు. దేవాలయ ప్రాంగణంలోని పరిసర ప్రాంతాలలో కూడా శివనామ స్మరణతో ఆత్మకూరు పట్టణం మారుమ్రోగింది.శివస్వాములకు ప్రత్యేకంగా ఇరుముడి కార్యక్రమం ఏర్పాటు చేసినటు వంటి సందర్భంగా ఆత్మకూర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్‌గాయత్రీరవికుమార్ యాదవ్ ఆత్మకూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ తదితరులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం తరంపలువురు స్వాములకు చిరసాభివందనం చేసిఆశీస్సులు తీసుకున్నారు. దేవాలయ ప్రాంగణంలో శివ స్వాముల నామస్మరణతో మారుమ్రోగిపోవడంతో పూజారులు ఇరుముడి కార్యక్రమానికి ప్రత్యేక పూజలు నిర్వహించడం తరం స్వాములకు ఇరుముడి కట్టించారు. పట్టణంలోని శివస్వాములతో పాటుగా పలువురు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్‌జిటి ఉపాధ్యాయుడికి సన్మానం

ఎస్‌జిటి ఉద్యోగం వచ్చిన ఉపాధ్యాయుడు మురళికి సన్మానం చేస్తున్న సిపిఎం నాయకులు

వీపనగండ్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :2008 డీఎస్సీలో గత ప్రభుత్వం తప్పిదవలన మెరిట్ జాబితా నుండి ఉద్యోగం కోల్పోయిన ఎస్ జి టి దయ్యపు మురళి ఇటీవల ప్రభుత్వం ఎస్ జి టి ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఉద్యోగ అర్హత పత్రం ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు విడివిడిగా బుధవారం నాడు సన్మానించడం జరిగింది. అయితే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్ ,రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 2008 డీఎస్సీలో గత ప్రభుత్వం తప్పిదం కారణంగా ఉద్యోగం రాని అధ్యాపకులకు కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి ఉద్యోగాలు ఇస్తాము న్యాయం చేస్తామని మేనిఫెస్టోలో పెట్టిఇప్పుడు ఉద్యోగం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతకు, అండగా ఉంటుందని ఇప్పటికే డీఎస్సీలో అనేక పోస్టులు నింపడం జరిగిందని మిగతా ప్రభుత్వం ఉద్యోగ పార్టీలలో కూడా పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగ పట్టబదులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీనినిలబెట్టుకున్నఅందుకు హర్షం వ్యక్తం చేస్తూ నిరుద్యోగులకు ఇచ్చిన మాట ను నిలబెట్టుకొని ఇంకా అనేకమంది నిరుద్యోగులు ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్నారని వారికి కూడా న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సిహెచ్ వెంకటయ్య నిరంజన్ యాదవ్ ,ఆశన్న ,బత్తుల రాముడు, నక్క ఈశ్వర్ ,వెంకటేశ్వర్ల గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు ,బసవరాజు గౌడు, ముదిగొండ గోపి, కావలి మహేష్ నాయుడు ,సంఘం వెంకటయ్య ,మధుగని బాల పిరు ,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాము రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన రూరల్ ఎస్పి జలంధర్ రెడ్డి

వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని కడుకుంట్ల గ్రామ నవ భారత్ యువశక్తి అధ్యక్షుడు సురేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా చత్రపతి శివాజీకి విగ్రహానికి ఘనంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యువశక్తి ఆధ్వర్యంలో కడుకుంట్ల గ్రామంలో మెగా రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎస్పి జలంధర్ రెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఎస్పి మాట్లాడారు. శివాజీ యొక్క గొప్పతనాన్ని యువకులకు తెలిపారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అలాగే బ్లడ్ డొనేషన్ పై అవగాహన కల్పించి యువతకు సందేశం ఇచ్చారు, నవ భారత్ యువశక్తి అధ్యక్షుడు సురేష్ యాదవ్ మాట్లాడుతూ రక్తదానం చేయడానికి యువకులు పెద్ద మొత్తంలో హాజరవ్వడం చాలా సంతోషమని క్యాంప్ లో 50 యూనిట్స్ బ్లడ్ సేకరించామని తెలిపి, యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు కాగితాల మధు కడుకుంట్ల యువకుల్ని ప్రత్యేకంగా అభినందించారు.రక్తదానం ప్రాణదానం అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎస్పి జలంధర్ రెడ్డి, ప్రెసిడెంట్ సురేష్ యాదవ్, గ్రామ నవ భారత్ యువశక్తి యువకులు, ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

ఇసుక నిలువలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఇసుక నిల్వలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెబ్బేరు, ఫిబ్రవరి19 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో ఇసుక రీచులపై తహశీల్దార్లు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం పెబ్బేరు మండల పరిధిలోని వై శాఖాపురం గ్రామ సమీపంలో ఉన్న ఇసుక రీచును, రాంపురం గ్రామ శివారులో అధికారులు సీజ్ చేసిన ఇసుక నిల్వలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఇసుక రీచులపై సంబంధిత మండలాల తహశీల్దార్లు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక నిల్వలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకతరలింపు చేసే వారిపై నిఘాఉంచి, సదరు వ్యక్తులపై వాహనాలపైచర్యలు తీసుకోవాలని సూచించారు.రాంపురంలో ఇటీవల అధికారులు సీజ్‌చేసిన ఇసుక నిల్వలను జాగ్రత్తగా పర్యవేక్షణలో ఉంచాలని అక్కడే విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి సూచించారు.సీసీ కెమెరాలుపర్యవేక్షణలో నిఘాఉంచాలని చెప్పారు. పెబ్బేరు తహశీల్దార్ లక్ష్మి, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

వైభవంగా ఇరుముడి మహోత్సవం

పాదయాత్రగా బయలుదేరిన శివ స్వాములు

పెబ్బేరు, ఫిబ్రవరి19 ప్రభాతవార్త: పెబ్బేరు మున్సి పాలిటీ పరిధి లోని శ్రీరామ లింగేశ్వర దేవస్థానం ప్రాంగణంలో బుధ వారం ఇరుముడి మహోత్సవం కార్యక్రమం లో 130 మంది శివ స్వాములు ఇరుముడి కట్టడం జరిగింది. అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామలింగేశ్వర దేవస్థానం కొరకు విడివిడిగా విరాళం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ శ్రీ సాయినాథ్, మాజీ మార్కెట్ చైర్మన్ గౌనీ బుచ్చారెడ్డి, మాజీ సర్పంచ్ అక్కి సుశీల, శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ వేమారెడ్డి, గురుస్వామి గోనెల వెంక టేష్,శివ అగ్రస్వామి, మన్యంస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల శ్రేయస్సు కోసమే కార్డన్ సెర్చ్

- యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- ద్విచక్ర వాహనదారులు రక్షణ కవచంగా హెల్మెట్ ధరించాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్

సమావేశంలో మాట్లాడుతున్న నాగర్ కర్నూల్ అదనపు ఎస్పీ రామేశ్వర్, డిఎస్పీ శ్రీనివాసులు,సిఐ రవీందర్, ఎస్సై నాగరాజు

లింగాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ప్రజల శ్రేయస్సు కోసమే కాటన్ సెర్చ్ నిర్వహించినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్ అన్నారు. బుధవారం లింగాల మండల కేంద్రంలోని పోలీసు సిబ్బందితో తెల్లవారు జామున నుంచి కార్డెన్ సెర్చ్ ద్వారా ప్రతి ఇంటిని పోలీసులు తనిఖీలు నిర్వహించి శాంతిభద్రతల పరిరక్షణకు పలు సూచనలు చేశారు.అనంతరం విలేకరుల సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో కార్డెన్ సెర్చ్ చేస్తున్న సమయంలో 40 వాహనాలు పట్టుబడ్డాయని అందులో దాదాపుగా 20వాహనాలకు సరైన పత్రాలు లేవని తెలిపారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేస్తున్నట్లు, వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు చూయించి వాహనాలను తీసుకెళ్ళాలని సూచించారు. అక్కడ ప్రజలకు సైబర్ నేరాలు, గంజాయి మాదకద్రవ్యాలు వాడడం వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. ద్విచక్ర వాహనదారులు రక్షణ కవచంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు అతివేగంగా అజాగ్రత్తగతో నడపరాదని సూచించారు.వీటితో కలిగే ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రైంకన్ డ్రైవ్‌లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. తమపై వేధింపులను మహిళలు నిర్భయంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చు అని పేర్కొన్నారు. ఎప్పుడో చనిపోతే ఇప్పుడే చనిపోయినట్లుగా నకిలీడెత్ సర్టిఫికెట్‌లు సృష్టించి ఇన్సూరెన్స్ చేయించి సగం సగం వాటా తీసుకోవడంలో బ్రోకర్లు లింగాల మండలంలో చాలా మంది ఉన్నారని, అలాంటి వారు కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మారుతున్న సమాజానికి అనుగుణంగా కొత్తకొత్త యాప్‌లు రావడంతో వాటిని క్లిక్ చేయడం, ఓటిపి చెప్పడంతో చాలా మంది వేల రూపాయలు పోగట్టుకున్నారని సైబర్ క్రైమ్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలని కోరారు. కొత్త యాప్‌లతో తెలియని వ్యక్తులు ఓటిపి చెప్పామని ఫోన్ కాల్స్ వేస్తే వెంటనే 100కు లేదా 1930కు ఫిర్యాదు చేయాలని కోరారు.యువత చరవాణిలో ఆన్‌లైన్ మోసాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట డిఎస్పీశ్రీనివాసులు, సిఐ రవీందర్,ఆయా మండలాల ఎస్సైలు ,లింగాల ఎస్సై నాగరాజు,బల్మూర్ ఎస్సై రమాదేవి, అచ్చంపేట ఎస్సైలు రమేష్,ఇందిరా,ఈగల పెంటఎస్సై వీరమల్లు,శివ కుమార్, సైదులు,సదాహుస్సేన్,70మందిపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేద్దాం

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

కోయిలకొండ, ఫిబ్రవరి19 ప్రభాతవార్త: ఈనెల 21న నారాయణపేట జిల్లా కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మండలము నుంచి పదివేల మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కదలి వెళ్లాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై. విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు పెరికి వీడు సత్యపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిట్ల శేఖర్‌లతో కలసి ఆయన మండల కేంద్రమైన కోయిలకొండలో విలేకరులతో మాట్లాడుతూ కోయిలకొండ మండల అభివృద్ధి కొరకు సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి గ్రామం నుంచి భారీ సంఖ్యలో కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు మాజీ ఎంపిటిసి బండి యాదవ్ కుమార్, సుధాకర్ రెడ్డి, నారాయణపేట సోషల్ మీడియా కన్వీనర్ ఎం. రామస్వామి, మాజీ సర్పంచ్ రాజు నాయక్, సూరారం వెంకటయ్య, రవి నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

వీపనగండ్ల, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త: వీపనగండ్ల మండలంలోని బొల్లారం గ్రామ నివాసి అయిన రాచాల శ్రీనివాస్ గౌడ్ వయసు 49 అనే వ్యక్తి కుటుంబ కలహాలతో బుధవారం 9 గంటల సమయంలో తమ వ్యవసాయం పొలం దగ్గర పెట్రోల్ పోసుకొని ఒంటిమీద నిప్పంటించుకుని చనిపోయినట్లు వీపనగండ్ల ఎస్సై కె.రాణి తెలిపారు. అయితే భూమి తగాదాల వల్ల అతను ఆత్మహత్యకు గురైనట్లు ఆయన భార్య నీరజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే శ్రీనివాస్ గౌడ్ ఆయన తండ్రి యగు నాగయ్య గౌడ్ కు ఇద్దరు భార్యలు అయితే మొదటి భార్య కొడుకు శ్రీనివాస్ గౌడ్ ఇతను మహబూబ్‌నగర్ లో నివాసం ఉంటున్నట్లు ఆయన భార్య తెలిపింది. మంగళవారం నాడు బొల్లారం గ్రామానికి వచ్చి అతని తండ్రితో భూమి విషయము గూర్చి అడగగా నాకు కూడా వాటా కావాలి. నేను సొంతంగా భూమి దున్నుకొని బతుకుతానని తండ్రితో వాగ్వాదానికి దిగినట్టు తెలిసింది. దానితో అతను మనస్తాపానికి గురి అయ్యి బుధవారం నాడు 9 గంటల సమయంలో తమ సొంత వ్యవసాయం పొలం దగ్గరకు వెళ్లి ఒంటిమీద పెట్రోల్ పోసుకొని బలవత్ మరణానికి గురి అయినట్లు అతని భార్య నీరజ తెలిపారు. ఈ తగాదాలు గత కొన్ని రోజులుగా నడుస్తున్నాయని ఇవి భరించలేక అతను వ్యవసాయ పొలం దగ్గర పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలుస్తోంది.

క్రీడాకారులకు ప్రోత్సాహకం అందజేసిన మాజీ సర్పంచ్

వెల్టూర్‌లో మాజీ సర్పంచ్‌ను సన్మానిస్తున్న యువకులు

ఉప్పునుంతల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : జిల్లా స్థాయిలో 34వ జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకం అందజేసిన వెల్టూర్ మాజీ సర్పంచ్ గున్న మోని లింగమయ్య యాదవ్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. క్రీడాకారులకు వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ క్రీడాకారులకు నిర్వహిస్తున్న క్యాంపులో అయ్యే ఖర్చు కోసం క్రీడాకారుల కోసం అడిగిన వెంటనే అందజేసిన మాజీ సర్పంచు లింగమయ్య యాదవ్ ను సన్మానిస్తూ కబడ్డీ జట్ల బాల బాలికల తరఫున ఉపాధ్యాయులు, యువకులు మాజీ సర్పంచ్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

నేడు వీపనగండ్లకు మంత్రి రాక

వీపనగండ్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వీపనగండ్ల మండల కేంద్రానికి నేడు వస్తున్నారు. ఆయన మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన 108 అంబులెన్స్ ను ప్రారంభిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య యాదవ్ ,రవీందర్ రెడ్డి, గోపి నక్క ,విష్ణు తెలిపారు. దీనితోపాటు ఇతర కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారని వారు తెలిపారు.

నష్టనివారణ కోసం బీమా ఖచ్చితంగా కలిగి వుండాలి

అగ్ని ప్రమాదానికి గురైన గోదామును పరిశీలిస్తున్న వాకిటి శ్రీధర్

వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త : అగ్నిప్రమాద బాధితున్ని ఫోన్ ద్వారా పరామర్శించిన మాజీ మంత్రి ప్రమాద స్థలాన్ని సందర్శించిన మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ 23 వార్డుకు చెందిన కార్పెంటర్ జీవన్ గోధాం (బాలాజీ నగర్) నందు మంగళవారం రాత్రి అగ్నిప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫోన్ ద్వారా పరామర్శించి మనోధైర్యం కలిపించారు. నష్టం లక్షలలో జరగడం దురదృష్టకరం అని ధైర్యంగా ఉండాలని మీకు అండగా ఉంటామని అన్నారు. అనంతరం ప్రమాద స్థలాన్ని మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ సందర్శించి పరిశీలించారు. లక్షలల్లో నష్టం జరిగి బాధితుడు జీవన్ కష్టాల్లో ఉన్నారని ప్రభుత్వం ఆదు కోవాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చి పంచనామా చేయించారు. పరామర్శించిన వారిలో నందిమల్ల అశోక్, ఉంగ్లమ్. తిరుమల్, జోహేబ్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

బాధిత రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

మక్తల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంతో భూములను కోల్పోతున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని కాంగ్రెస్ మక్తల్ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు రవి కుమార్ అన్నారు.బుధవారం మక్తల్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూములను కోల్పోతున్న రైతులకు మెరుగైన పరిహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలోనే పూర్తిగా వెనుకబడిన నారాయణపేట జిల్లాను పూర్తిస్థాయిలో సస్యశ్యామలం చేసేందుకు ఈ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రస్తుతం సర్వే పనులు జరుగుతున్నాయని,రైతులందరూ సర్వేకు పూర్తిగా సహకరించాలని వారు కోరారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ స్వార్థం కోసం రైతులను రెచ్చగొట్టడం సరికాదని అన్నారు. సమావేశంలో మాజీ ఉప సర్పంచ్ కట్ట సురేష్ కుమార్, నాయకులు పంచలింగాల నాగేష్, గద్వాల రవికుమార్, బోయ నరసింహ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

శ్రీశైల మల్లన్న సన్నిధికి పాదయాత్రగా బయలుదేరిన శివ స్వాములు

పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరిన శివస్వాములు

మూసాపేట, ఫిబ్రవరి 19ప్రభాతవార్త: మండలంలోని చక్రాపూర్ గ్రామ శివ స్వాములు శ్రీ కందూరు రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో 28 శివభక్తులు శివస్వాముల మాల ధరించారు 45 రోజులు నిష్టతో శివయ్య దీక్ష పరించి చక్రాపూర్ శివాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిరోజు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఉదయం గురుస్వాములు ఉప్పరి వెంకటయ్య, ఉప్పరిజగదీష్, గంటెల బ్రహ్మయ్య, గజ్జలీ కురుమూర్తి ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించి శివ స్వాములందరికీ ఇరుముడికట్టి శివస్వాములకు అందజేశారు. చక్రాపూర్ నుండి శ్రీశైల మల్లన్న క్షేత్రం వరకు పాదయాత్రగా బయలుదేరారు. శ్రీశైలం వెళ్లే వరకు 5 రోజుల సమయం పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శివ స్వాములు కావలి శేఖర్ స్వామి, కావలి నరేష్ స్వామి, మొగులయ్య స్వామి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : మండల పరిధిలోని కూచూరు గ్రామ శివస్వాములు హనుమాన్ ఆలయం నుండి దాదాపు 20 మంది శివమాల ధారణ స్వాములు జ్యోతిర్ముడులతో శ్రీశైలం వరకు పాదయాత్రగా బయలు దేరారు. గురుస్వామి ఆధ్వర్యంలో ఉదయం జ్యోతిర్లింగాల పూజ చేసి శివ పార్వతులను పల్లకిలో ఊరేగింపు చేసారు. ఈ సందర్భంగా శివస్వాములు మాట్లాడుతూ 15సంవత్సరాలుగా శివ మాలధారణను భక్తిశ్రద్ధలతో ధరిస్తున్నామని అన్నారు. ఈ పాదయాత్ర శ్రీశైలం మల్లన్నస్వామి కొండ వరకు కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు వారి కుటుంబీకులు గ్రామస్థులు శివ భక్తులు పాల్గొంటున్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

మూసాపేట్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:పాఠశాల సంస్థ బాధ్యతలు, ఉపాధ్యాయుల బోధన నిర్వహణ విధానం అర్థం చేసుకోవడానికి వీలు కల్పించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకుంటామని జానంపేట ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రాజు అన్నారు.బుధవారం ఉదయం జానంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా, అధికారులుగా 10వతరగతి విద్యార్థులు వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులు అనూష,కలెక్టర్ సంగీత, సి, డిఎస్ ఈ గాయత్రి, డీఈవో గోపీచంద్, పిఈఓ బి.నందిని, డిప్యూటీ ఈవోఎం, అక్షర,ఎంఈఓ రాధా,ఇర్ఫాన్,భానుప్రసాద్, సాయికిరణ

ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సర్టిఫికెట్ అందుకున్న హకీమ్ విశ్వప్రసాద్

ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సర్టిఫికెట్ అందుకుంటున్న హకీమ్ విశ్వప్రసాద్

కల్వకుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: క్లబ్ మరియు రాష్ట్ర స్థాయిలో లయన్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు కృషి చేస్తున్న నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ నుండి గతంలో రీజియన్ చైర్మెన్‌గా, డిస్ట్రిక్ట్‌లో వివిధ హోదాలలో పనిచేసిన హకీమ్ విశ్వప్రసాద్‌కు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అప్రెసియేషన్ సర్టిఫికెట్ వరించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గాట్ ఏరియా లీడర్, మాజీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సునీల్ కుమార్ మరియు లయన్స్ గవర్నర్ కోటేశ్వరరావు, ఫౌండేషన్ ఏరియా లీడర్ నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఈ సర్టిఫికెట్ అందుకున్నారు. తాను రీజియన్ చైర్మన్‌గా పనిచేసినకాలంలో చేసిన కార్యక్రమాలు, క్లబ్‌లతో వ్యవహరించిన తీరు,డిస్ట్రిక్ట్‌లో కనబరచిన ప్రతిభ ఆధారంగా ఈ సర్టిఫికెట్ వచ్చింది. క్లబ్ ఆక్టివిటిగా మరియు రీజియన్ చైర్మన్‌గా పనిచేసిన కాలంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. ప్రస్తుతం కాబినెట్‌లో పూర్వ జిల్లా హనరింగ్ కార్యక్రమం కోఆర్డినేటర్‌గా ఉండి విజయవంతంగా నిర్వహించినందుకు ఈ సర్టిఫికెట్ అందుకున్నారు. ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ అందుకున్న హకీం విశ్వప్రసాద్‌కు మాజీ గవర్నర్‌లు చెన్న కిషన్ రెడ్డి, ప్రేమకుమార్, రాధాకృష్ణ, జూలూరు రఘులు, నాగర్‌కర్నూల్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ఉపాధ్యాయులైన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయ బృందం

వెల్దండ, ఫిబ్రవరి19 ప్రభాతవార్త: మండలంలోని పెద్దాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై సమర్థంగా పాఠశాల తరగతి గదుల్లో విద్యార్థులకు చక్కటి పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగాలక్షిత, కలెక్టరుగా సంశిత డీఈఓగా ఝాన్సీలు వ్యవహరించారు. కార్యక్రమానికి ఎంఈఓ చంద్రుడు ముఖ్యఅతిథిగా హజరై పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులంతా ఉన్నత శిఖరాల నుఅధిరోహించే విధంగాచదువుపై ప్రత్యేక శ్రద్ధచూపాలనన్నారు. ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాల హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

లింగాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: లింగాల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులకు విద్యాబోధన చేశారు. పాఠశాలలో మొత్తం 54 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. జిల్లా కలెక్టర్‌గా ఓ.నందిని, విద్యాశాఖ మంత్రి యం.ప్రణీత,జాయింట్ కలెక్టర్ అహ్మద్, డిప్యూటీ కలెక్టర్ జె.శ్వేత, విద్యాశాఖ కమిషనర్‌గా శ్రీజ, డిఈఓగా యస్.మాధవి, డిప్యూటీ డిఈఓ శివలీల,మండల విద్యాధికారి సమీర, ఆర్‌జెడి గంగా, ప్రధానోపాధ్యాయులుగా వాణిశ్రీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంగమ్మ, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు కొండయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వరశర్మ, శంకరయ్య, పురుషోత్తం, శేఖర్, వసంత్ కుమార్ యాదవ్, నరసింహ, రమేష్, ధరమ్ సింగ్, రామచంద్రయ్య, శివకుమార్, సురేష్, రాజా, శ్రావణ్ కుమార్, కవితారాణి, శశికళ, చంద్రకళ, సుజాత షమీనా, మహేశ్వరి, రహిమ బేగం, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డి

మద్దూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని కొత్తపల్లి మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, బాధితుడు ఎల్లప్ప కుటుంబాన్ని పరామర్శించారు. మీడియా సమావేశం నిర్వహించి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నా అరాచకాలను మానుకోవాలని విమర్శించారు. బాధితుడు అల్లిపురం గ్రామానికి చెందిన ఎల్లప్పను పోలీసులు కొట్టడం చాలా బాధాకరమని ఉన్నారు ఎల్లప్పనును కొట్టిన ఎస్సై,సీఐ అల్లిపూర్ గ్రామం మాజీ సర్పంచ్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు మూడు రోజుల్లో వారిపై చర్యలు తీసుకోకుంటే మద్దూర్ మండల బందుకు పిలుపునిస్తానని డిమాండ్ చేశారు. అదేవిధంగా మద్దూరు మండల ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ముదిరాజులపై దాడులు చేయడం సరికాదన్నారు. దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్య తీసుకోని ఎడల మద్దూరు మండల ముదిరాజ్ సంఘాలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మద్దూరు మండల అధ్యక్షులు కంచర్ల గోపాల్,ఎండి సలీం, మహిపాల్ గౌడ్,నెల్లి రాములు,సాయిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

తుల్జాభవాని పూజలో ఎమ్మెల్యే జీఎంఆర్

భూత్పూర్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త : గిరిజనుల ప్రత్యేక దేవత తుల్జభవాని ప్రత్యేక పూజలు భూత్పూర్ మండలం పోతులమడుగు సుక్య తండా లో బుధవారం ఘనంగా నిర్వహించారు.మాజీ సర్పంచి హరియానాయక్,సీనియర్ జర్నలిస్ట్ శంకర్‌నాయక్‌లు నిర్వహించిన తుల్జభవాని ప్రత్యేక పూజలో దేవరకద్రఎమ్మెల్యే జిమధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహిస్తున్న హరియానాయక్,శంకర్‌నాయక్‌లను వారి కుటుంబ సభ్యుల్ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు లిక్కి విజయ్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి,బజారు పరుశురాం తదితరులున్నారు.



పోతులమడుగులో తుల్జాభవాని పండుగ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

గద్వాల మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించుకొని గద్వాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగాకృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. బుధవారం గద్వాల్ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పౌరుల ప్రాథమిక అవసరాలను తీర్చడమే లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది పని చేయాలని అన్నారు. గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 37 వార్డులపై రెవెన్యూ, పారిశుధ్యం, మెప్మా, అకౌంట్స్, ఇంజినీరింగ్ వంటి విభాగాల వారీగా సమీక్ష నిర్వహించి, ప్రతి అంశంపై సమగ్ర వివరాలనుఅడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకునే విధంగా వార్డుల వారీగా ఆస్తి, భూమి, దుకాణాల వసూళ్లను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. అలాగే ప్రతి బిల్ కలెక్టర్ యొక్కవారు వారీ వసూళ్ల నివేదికను సమర్పించాల్సిందిగా సూచించారు. అకౌంట్స్ విభాగానికి ఉద్యోగుల వేతనాలను విడుదల చేయాలని, అన్ని లెక్కలు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. పారిశుధ్య విభాగంలో ప్రతి వార్డు స్థాయిలో పారిశుధ్య కార్మికుల వివరాలను సిద్ధం చేయాలని సూచించారు. ప్రత్యేకించి, ఎక్కువ మురికితో సమస్యగా ఉన్న ప్రాంతాల్లో అదనపు కార్మికులను నియమించి పరిశుధ్య పనులను చేపట్టాలన్నారు. అవసరానికి అనుగుణంగా అన్ని వార్డులలో కార్మికులతో ప్రతిరోజు పరిశుధ్య పనులను చేపట్టాలని సూచించారు. శుక్రవారం నాటికి ప్రతి వార్డు అధికారికి వార్డుల కేటాయింపు లూబ్ జరగాలని, శనివారం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల పరిశీలన జరిపి, ముఖ్యంగా డంపింగ్ యార్డులు, తడి, పొడి చెత్త వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం నుండి ప్రతి వార్డు అధికారి తమకు కేటాయించిన వార్డులలోనే ఉండి పనులను పర్యవేక్షిస్తూ,నిబంధనల ప్రకారం కార్యాచరణను చేపట్టాలని సూచించారు. వార్డు అధికారులు తమ పరిధిలో పారిశుధ్యం, రెవెన్యూ బిల్లుల వసూళ్లు, మెప్మా కార్యకలాపాలు, లేఅవుట్లు, విద్యుత్,తాగునీరు సరఫరావంటి అన్ని విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి వార్డులో జరుగుతున్న పనులను సమిష్టిగా అమలు చేసి, క్రమంగా పర్యవేక్షించాల్సిన బాధ్యత వార్డు అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. వార్డులలో పర్యటించి చేపట్టిన పనులను స్వయంగా పరిశీలిస్తానని, ప్రతి వార్డు అధికారికి ఆయా వార్డులపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష సమావేశం నిర్వహించి పురోగతిని అంచనా వేస్తానని వెల్లడించారు. అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులకు ఆదేశించారు. వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన పనులన్నింటిని సమర్థవంతంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ దశరథ్, వార్డు అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్ సంతోష్

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వేగంగా నిర్మాణం చేసే విధంగా

గ్రామాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త : ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు వేగంగా ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేసే విధంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు అవగాహన సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలతో వెబ్‌ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పథకాలకు ముందుగా ఎంపిక చేయబడిన 15 గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేసే విధంగా చర్యలుతీసుకోవాలని ఎంపీడీఓలను ఆదేశించారు. లబ్ధిదారులందరికీ ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ సమావేశాలు నిర్వహించి, ఇళ్ల నిర్మాణం పై అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులందరినీ సమావేశానికి పిలిపించి కొత్తగా ఇల్లు నిర్మాణం చేసుకునే వారికే పథకం వర్తిస్తుందని, ఇదివరకే సగంనిర్మించిన వారికి వర్తించదని తెలియజేయాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతి ఒక్క విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఇల్లు ప్రారంభించే సమయంలో పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులకు భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలని, తాసిల్దార్లు సైతం ఇసుక విషయంలో వారికి దగ్గర్లో ఉన్న రీచ్ నుంచి ఇసుక తీసుకునేందుకు అనుమతి ఇవ్వాలని సూచించారు. ఇల్లు ప్రారంభమైన మొదటి రోజు సైట్ నుంచి పంచాయతీ కార్యదర్శులు ఆప్ లో ఫోటోలు అప్లోడ్ చేయాలని చెప్పారు. ఇంటి నిర్మాణాన్ని బట్టి విడతల వారీగా నగదు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వస్తుందని వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు.అదేవిధంగా, జిల్లాలోని మిగతా గ్రామాల్లో కూడా పథకాలు ఏ క్షణమైనా ప్రారంభమయ్యే అవకాశం ఉందని, కాబట్టి అర్హుల జాబితాను మరోసారి వెరిఫై చేసి లబ్ధిదారుల ఫైనల్ జాబితా సిద్ధం చేసుకోవాలని ఎంపీడీఓలకు సూచించారు. ఒకే ఇంట్లో ఇద్దరికీ పథకాల లబ్ధి చేకూరాకుండా జాగ్రత్తగా వెరిఫై చేయాలని చెప్పారు. ఎట్టి పరిస్థితిలోనూ అనర్హులు జాబితాలోకి చూసుకోవాలన్నారు. తాగునీటి సమస్యలు రానివ్వదు వేసవిసమీపిస్తున్న తరుణంలో గ్రామాలు, పట్టణాల్లో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పరిష్తితుల్లో స్థానికంగా ఉండే బోర్లను వినియోగించేలా ఏర్పాటు చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో స్థానిక తాగునీటి వనరులు బోర్లు,మోటార్లు, చేతి పంపులు ఏవైనా పనిచేయకుండా ఉన్నట్లయితే వెంటనే వాటిని మరమ్మతులు చేయించి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో ఉండే ట్యాంకుల్లో నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, పది రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు. వాటర్ ట్యాంకర్లను కూడా అవసరాన్ని బట్టి సిద్ధం చేసుకోవాలన్నారు. స్థానికంగా ప్రత్యామ్నాయ నీటి వనరులు లేని గ్రామాల్లో ప్రైవేటు బోర్లను అందుబాటులోకి తీసుకొని వాటి ద్వారా తాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీకి వచ్చే కూలీలకు పని ప్రదేశాల్లోఎండ నుంచి ఉపశమనం కల్పించేందుకు నీడ తాగునీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో సాగు చేయని భూములను గుర్తించి మార్కింగ్ త్వరగా పూర్తి చేయాలని తహశీల్దార్లకు ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులతో కలిసి సమన్వయం చేసుకొని ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. సమగ్ర ఇంటింటి సర్వే సమయంలో తాళం వేసి ఉన్న ఇండ్ల జాబితా మండలాధికారులకు పంపడం జరుగుతుందని, ఆ టీండ్లను కూడా వేగంగా సర్వే చేసి, 100 సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ యాదయ్య,డిఆర్‌డిఓ ఉమాదేవి, డిపిఓ సురేష్,జిల్లా వ్యవసాయఅధికారి గోవిందు నాయక్, హౌసింగ్ అధికారులు వివోఏ, పర్వతాలు, మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీరు మేఘారెడ్డి, వెబ్‌ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపీడీటీఓలు, ఎంపీఓలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో వెబ్‌ఎక్స్ ద్వారా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, పాల్గొన్న అధికారులు

మన ఇసుక వాహనం ద్వారానే ఇసుక తీసుకోవాలి

◆ అక్రమ ఇసుక వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు
◆ సమస్యలు తలెత్తితే కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు : వనపర్తి జిల్లా కలెక్టర్

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : జిల్లా ప్రజల అవసరం మేరకు మన ఇసుక వాహనం ద్వారా ఇంటి వద్దకే ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని, ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడు ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో 12ఇసుక రీచ్‌లు ఉన్నాయని, గృహ నిర్మాణాలు చేపడుతున్న జిల్లా ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుక ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైనట్లయితే ఐడిఓసి లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08545233525కు కాల్ చేసి తెలఎవచ్చని చెప్పారు.నేరుగా వచ్చి సమస్య తెలియజేయాలనుకునేవారు ఐడిఓసి లోని రూమ్ నెంబర్ 115కి వచ్చితమ సమస్యలను తెలియజేసి సహాయం పొందవచ్చు అని చెప్పారు. ఉదయం ఆరు గంటల నుంచి, సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

సత్యయాదవ్ ఎన్నిక పట్ల హర్షం

దన్వాడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: బీజేపీ జిల్లా అధ్యక్షునిగా సత్వయాదవ్ ఎన్నిక పట్ల ధన్వాడ మండల బీజేపీ నాయకులు కురుమూర్తి యాదవ్ తో పాటుగా పలువురు హర్షం వ్యక్తం చేశారు. సత్వయాదవ్ ఎన్నికతో నారాయణపేట జిల్లాలో బీజేపీ పార్టీ జలోపేతం అవతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటికి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈఓ గోవిందరాజులు

మద్దూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని బుధవారం నిజ్జింత గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ గోవిందరాజులు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల స్పెషల్ క్లాస్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులను తెలుగువ్యాకరణం, లెక్కల గురించి ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు.ఇంటర్నల్ మార్కుల వివరాలు, విద్యార్థుల అన్ని సబ్జెక్టుల విషయ పరిజ్ఞానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులుతో కలిసి ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లాజర్, వేణుగోపాల్,రంగ శ్రీనివాస్,విజయ్, దేవేంద్రప్ప, కె.శ్రీనివాస్, వెంకట్రాములు, ఆనందం, రామకృష్ణ, వరలక్ష్మి, పీడీ కతలప్ప, షఫీ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం రెడ్డి నాయక్

ఇటిక్యాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : మండల స్థాయి తెలుగు పద్య పఠన ప్రతిభ పోటీలలో మండల పరిధిలోని ఉదండాపురం గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులుప్రతిభ కనబరిచి బహుమతులకు ఎంపికయ్యారు. బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా మండలంలో నిర్వహించిన మండలస్థాయి తెలుగు ప్రతిభా పోటీలలో ఉదండాపురం గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థినీలు 8వ తరగతి విద్యార్థినిలు కె.రోజిత, కె.స్పందన ప్రథమ, ద్వితీయ బహుమతులు అలాగే 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థిని శివప్రియ ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు విజేతలుగా ఎంపికవడంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రెడ్డినాయక్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలను అభినందించారు.

అర్ధరాత్రి దాకా కొనసాగిన మండల సామాజిక తనిఖీ

● రూ.2 లక్షల ఒక వెయ్యి 359ల నిధుల దుర్వినియోగం రికవరీ పెనాల్టీకి ఆదేశాలు
● రూ.4 కోట్ల 49 లక్షలతో చేపట్టిన ఉపాధి పనులు

ఇటిక్యాల సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

ఇటిక్యాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీలలో 2023 ఏప్రిల్ నుండి 2024 మార్చి నెల వరకు రూ.4 కోట్ల 49 లక్షలతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీపనులు చేపట్టగా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం పనులను అలాగే కూలీలకు చెల్లింపుల మస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించగా సామాజిక తనిఖీ గుర్తించిన అవకతవకలువంటి అంశాలపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు.12 గంటలకు ప్రారంభమైన సామాజిక తనిఖీ ప్రజావేదిక అర్ధరాత్రి దాకా కొనసాగింది. ఇందులో రూ. 4 కోట్ల 49 లక్షలకుపైగా చేపట్టిన పనులలో సామాజిక తనిఖీ ప్రాంతం గుర్తించిన అవకతవకలో 2 లక్షల ఒక్క వెయ్యి 359లను గుర్తించి నిర్ధారించారు. సామాజిక తనిఖీ బృందంఈనెల 11నుండి గ్రామాలలోకి వెళ్లి పనుల పరిశీలన మస్టర్ల వారీగాకూలీలకు చెల్లించిన వివరాలు వంటి వాటిపై గ్రామ సభలో గుర్తించారు. మంగళవారం మండల ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించగా ఈకార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ స్థానికసంస్థల అదనపు కలెక్టర్ డిఆర్డిఏ పిడి నర్సింగరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజా వేదిక అర్ధరాత్రి వరకు కొనసాగింది. గ్రామాల వారిగా పూర్తిస్థాయి లెక్కలతో చేపట్టిన పనుల వివరాలు. కూలీలకు చెల్లించిన కూలి డబ్బుల తేడాలను గుర్తించారు.ఉపాధి హామీ పథకంలో పనిచేసిన ఉద్యోగులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు రికవరీ పెనాల్టీకి ఆదేశించారు.

గ్రామాల వారిగా రికవరీ, పెనాల్టీలు.....

కోదండపురంలో 17 వేల 232, పెద్దదిన్నె 13 వేల 500 కొండేరు, రూ.3 వేల 665, జింకలపల్లి, రూ.6 వేల 965. ఆర్ గార్లపాడు.7 వేల 500, ఉదండాపురం 4 వేలు. సాతర్ల 7 వేల 20 రూపాయలు. బీచుపల్లి.10వేల 473. షేక్ పల్లి.2 వేల 262. శనగపల్లి.4.వేలు. తిమ్మాపూర్. 2 వేల 937. బట్ల దీన్నే.12 వేల 388. బి వీరాపురం.4 వేల 500. బుడ్డారెడ్డిపల్లి. ఒక్క వెయ్యి.. మునగాల.8 వేల 992. నక్కలపల్లి.37 వేల 417రూపాయలు. షాబాద్ 10, వేలు. శాసనూలు 3 వేల 500. శివనం పల్లి 1వేయి 250. గోపాల్ దీన్నే 500. వల్లూరు 1585 రూపాయలు. ఎర్రవల్లి 3 వేలు. పుటాన్ దొడ్డి. 8 వేల 438. ఎం ఆర్ చెరువు. 2 వేల 544. చాగాపురం 2.088 రూపాయలు. ధర్మవరం 300 రూపాయలు. వేముల 12 వేల 810 రూపాయలు. వావిలాల 8వేలు. ఇటిక్యాలమండల కేంద్రంలో 3.వేల 352 రూపాయలు చొప్పున గ్రామాల వారిగా రికవరీ పెనాల్టీ లను గుర్తించి ఇందులో బాధ్యులైన వారి నుండి రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్ అజార్ మొహియుద్దీన్. సామాజిక తనిఖీ ఎస్ఆర్పి బాలు నాయక్. ఏపీఓశివ జ్యోతి.పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు. టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన

నవాబుపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలులో భాగంగా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన చేపట్టాలని ఏపీవో జ్యోతి పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ఈ సందర్భంగా తెలియజేశారు. మండల పరిధిలోని కూచూరు గ్రామంలో బుధవారం లబ్ధిదారుల ఇండ్ల పరిస్థితిని పరిశీలించి పారదర్శకంగా లబ్ధిదారులకుఇందిరమ్మ ఇండ్లు అందేలా చూస్తున్నామని ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిపి సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ విజయలక్ష్మి టిఏ జైపాల్ రెడ్డిలతోపాటు ఇందిరమ్మ కమిటీసభ్యులు పరమటి వెంకటయ్య,భవాని,కృష్ణయ్య, బొంకురు మల్లయ్య, శేఖర్,అంగన్వాడీ టీచర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులను పరిశీలిస్తున్న దృశ్యం

పంటల డిజిటల్ క్రాప్ట్ నమోదు

డిజిటల్ క్రాప్ట్ చేస్తున్న దృశ్యం

వెల్దండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు తమ వ్యవసాయ పొలాలలో సాగుచేసిన పంటలను డీసీఎస్ డిజిటల్ క్రాప్ట్ సర్వే నమోదును చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారులు గణ

భూత్పూర్‌లో ఘనంగా శకటోత్సవం

■ జనసంద్రమైన భూత్పూర్ హైవే ■ భక్తిశ్రద్ధలతో ఎద్దులబండ్ల ప్రదర్శన

భూత్పూర్,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : మునిరంగస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా బుధవారం సాయంత్రం భూత్పూర్‌లో శకటోత్సవం(ఎద్దులబండ్ల ప్రదర్శన) నేత్ర పర్వంగా నిర్వ హించారు. శకటోత్సవం సందర్భంగా భూత్పూర్ హైవే జనసంద్రంగా మారింది.మహిమాన్విత శ్రీముని రంగస్వామి బ్రహ్మోత్సవాలు ఏటా వారం రోజుల పాటు అత్యంత కన్నుల పండువగా నిర్వహిస్తారు.జాతర మహోత్సవాలు తిలకించేందుకు భూత్పూర్‌తో పాటు చుట్టుపక్కల జనాలు తండోపతండాలుగా తరలివస్తారు.వేల సంఖ్యలో హాజరయ్యే బ్రహ్మోత్సవాల్లో తొలి అంకమైన శకటోత్సవాన్ని తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాలతోపాటు పొరుగు జిల్లాలప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. భూత్పూర్ చౌరస్తా నుంచి కిలోమీటరు దూరంలో కొలువుధీరిన మునిరంగస్వామి ఆలయం వరకుఇసుకవేస్తే రాలనంత జనం హాజరయ్యారు. ఆటోలు మొదలు కొని ట్రాక్టర్లు,డీసీఎంలు,ఎద్దుల బండ్లతో భక్తులు,ప్రజలు ప్రదర్శన నిర్వహిస్తూఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తమ భక్తిని చాటారు .పార్టీలకతీతంగా వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు,భక్త బృందాలు,భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని మునిరంగడి పట్ల తమకున్న భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమటి చైర్మన్ గడ్డం ఎల్లప్ప,ప్రధాన కార్యదర్శి మండి అంజి,నిర్వహకులు బోరింగ్ నర్సింహులుతో పాటు పట్టణ కాంగ్రెస్‌అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులుతో పాటు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్, నాయకులు బజారు పరుశురాం,గోవర్ధన్‌గౌడ్,దెంది చంద్రకాంత్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి పార్టీ సీనియర్ నాయకులు టిమురళిధర్‌గౌడ్,సత్తూర్‌నారాయణగౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,మేకల సత్యనారాయణ,గడ్డంయాదయ్య,గడ్డంరాములు,గడ్డంప్రేమ్,సత్తూర్ అశోకగౌడ్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,వడ్ల బ్రహ్మయ్య,గొడుదు వెంకటరాజు,పులగుర్ల మల్లేష్,రాము రాథోడ్,మొహ్మద్ ఆహ్మద్,మొహ్మద్ సాధిక్,బీక్యానాయక్,వడ్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

డోలు వాయించిన టీఎంగౌడ్: జాతరలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టీ మురళిధర్‌గౌడ్ డోలు వాయించి మునిరంగస్వామి పట్ల తన భక్తి ప్రపత్తిని చాటుకున్నారు. టీఎం గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షుడు గడ్డం ప్రేమ్ కుమార్ డోలు వాయించి తమ భక్తిని బాటారు. బీఆర్ఎస్ నాయకులు తమ ఆనందం వ్యక్తం చేస్తూ జాతరలో నాట్యం చేశారు.

జాతరలో అన్నదానం

భూత్పూర్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త : భూత్పూర్ పట్టణ కేంద్రంలో గడచిన రెండ్రోజులుగా వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.రెండో రోజైన బుధవారం శకటోత్సవాల సందర్భంగా జాతరలో భక్తులు,శివస్వాములకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి మురళిధర్‌గౌడ్-భవాని దంపతులు ప్రతీఏటా ఆనవాయితీగా నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.టీఎం గౌడ్ గత ఐదారేండ్లుగా జాతరలో భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు.

మీరే రోల్ మోడల్స్

(మొదటి పేజీ తరువాయి)

ఆమె ఆకాంక్షించారు. ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏ ఉద్దేశంతో అయితే ఈ కార్యక్రమాన్ని రూపొందించారో ఆ ఉద్దేశాన్ని మీరు నిజం చేయాలని, అలాగే మీరందరూ ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అన్ని విధాలా మీకు అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి సతీమణి, మహిళలు కలిసి జిల్లా కలెక్టర్, ఎస్పీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. అనంతరం ముఖ్య అతిథులు శిక్షణ పొందిన మహిళలకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సెట్విన్ విజయ్ కుమార్,హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, శ్రీనివాస్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా మనోహర్, రాజుగౌడ్, ఖాజా, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డిఎస్ఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్ పాల్గొన్నారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల ప్రకాశ్ కన్నుమూత

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మహబూబ్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ డీసీసీ అధ్యక్షుడు ముత్యాల ప్రకాశ్ (77) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఉమ్మడి జిల్లాలోనే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయన పలు పదవులను అధిరోహించారు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో ముత్యాల ప్రకాశ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా చురుగ్గా పనిచేశారు. 1981లో మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలుపొందారు. మహబూబ్ నగర్ సూపర్ బజార్ చైర్మన్, రీజినల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్, జెడ్ఆర్ యుసీసీ సభ్యుడిగా పనిచేశారు.1999, 2004వరకు మున్సిపల్ చైర్మన్‌గా,2005నుంచి 2012వరకు డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగారు. 2012లో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ముత్యాల ప్రకాశ్ మృతిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

వట్టెం బస్టాండులో అనాథ వృద్ధుడి మృతి

బిజినేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: వట్టెం గ్రామానికి చెందిన గోవింద్ (65) అనే అనాథ వృద్ధుడు బుధవారం మృతి చెందాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రెండవ ఎస్సై రాజశేఖర్ మృతదేహాన్ని నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. మృతిచెందిన గోవిందుకు కుటుంబీకులు ఎవరూ లేకపోవడంతో గ్రామంలో యాచిస్తూ జీవనం కొనసాగించేవాడని గ్రామస్తులు తెలిపారు. సరైన ఆహారం దొరకపోవడం అనారోగ్యంతో మృతి చెంది ఉంటాడని గ్రామస్తులు వివరించారు

సబ్ సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారులు

నవాబుపేట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: జిల్లా వైద్యాధికారి డా. కృష్ణ ఎన్మనగండ్లలోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో అందుతున్న సేవల గురించి స్థానిక మెడికల్ ఆఫీసర్ డా. శ్రావణ్ కుమార్‌ని అడిగి తెలుసుకున్నారు. సబ్ సెంటర్‌లోని అన్ని రకాల రిజిస్టర్‌లను తనిఖీ చేశారు.ఇంకా మెరుగైన సేవలు ప్రజలకు అందించాలని ఏఎన్ఎం కేజియాకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఈఓ సుభాష్ చంద్రబోస్, స్థానిక మాజీ సర్పంచ్ జయమ్మ హనుమంతు ఆశా కార్యకర్తలు జయలక్ష్మి, నీలమ్మ, నరసమ్మ, రాములమ్మ, మల్లమ్మ ఉన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కు పంపిణీ

నారాయణపేట టౌన్ , ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : దామరగిద్ద మండలం లోకుర్తి గ్రామానికి చెందిన అనిల్ మమత కులాంతర వివాహం చేసుకుని ప్రోత్సాహక బహుమతి కొరకు ఆన్‌లైన్‌లో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా వారికి రూ2.50 వేల ప్రోత్సాహక బహుమతి మంజూరైంది. చెక్కును బుధవారం నారాయణపేట శాసన సభ్యురాలు డా.పర్ణికరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి తెలిపారు. చెక్కు పంపిణీలో మార్కెట్ కమిటి చైర్మన్ శివారెడ్డి, మాజీ చైర్మన్ నాగరాజు, డైరెక్టర్ బోయ శరణప్పతోపాటు జిల్లా కార్యాలయసిబ్బంది పూజారి నర్సింహులు, వసంత్ కుమార్ పాల్గొన్నారు.



ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

వైభవంగా చత్రపతి శివాజీ మహారాజ్ శోభయాత్ర

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో శోభయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వనపర్తి పట్టణంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పూలతో అలంకరించిన వాహనంపై శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి శోభయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామాలయం నుండి పాలిటెక్నిక్ కళాశాల ముందు ఉన్నశివాజీ విగ్రహం వరకు అంగరంగ వైభవంగా శోభయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా యువకులు డీజే పాటలు,నృత్యాలు, చెక్క భజనలు చూపరులను ఆకట్టుకున్నాయి. శోభయాత్ర సందర్భంగా పోలీసు అధికారులు పకడ్బందీగా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహించారు.శోభయాత్రలో హిందూ సంఘాలనాయకులు,కార్యకర్తలు,యువకులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెబ్బేరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పెబ్బేరులో ఛత్రపతి శివాజీ జయంతిని హిందూ జాగృతం, బీజేపీ, హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్, ఏబీవీపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో శోభాయమానంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటంతో పెబ్బేరు పట్టణంలోని ఉదయం బైక్ ర్యాలీ, సాయంత్రం ఆంజనేయస్వామి ఆలయం నుంచి పోలీస్ స్టేషన్, సుభాష్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తావరకు ర్యాలీచేశారు. పట్టణ ప్రముఖులు, నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

ఆత్మకూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో బుధవారం రోజు మరాఠా యోధుడు హిందూ సామ్రాజ్య వ్యవస్థాపకుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీ చౌరస్తాలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు చెందినపలువురునాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బుధవారం శివుడు విగ్రహం దగ్గర చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్దకల్ మండలం మాజీ ఎంపీపీ వై రాజారెడ్డి హాజరై, చత్రపతి శివాజీ చిత్రపటానికి ఆయన చేతుల మీదుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్‌రెడ్డి,వెంకటన్న, బుజ్జి,హరిన్, కే పరుష, అశోక్ ,శివ స్వాములు, చత్రపతి శివాజీ యూత్ పాల్గొన్నారు.

మక్తల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంతో పాటు మండలంలోని కర్ని, చిట్యాల,అనుగొండ, ముస్లాయిపల్లి, పారేవుల, టేకులపల్లి, జక్లేర్, గుడిగండ్ల, సంగం బండ తదితర గ్రామాల్లో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో బైక్ ర్యాలీలను నిర్వహించారు.

చిన్నచింతకుంట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : దేశభక్తి, దైవభక్తితో పాటు మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు.



మండలంలోని లాల్‌కోట, నెల్లికొండి, గూడూరుతదితర గ్రామాలలో శివాజీ జయంతిని ఘనంగా జరుపు కున్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

ఉప్పునుంతల, ఫిబ్రవరి19 ప్రభాతవార్త: మండలంలోని ఉప్పరిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువకులు, గ్రామస్తులు ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి,ఉపాధ్యక్షులు వెంకటేష్,ప్రధాన కార్యదర్శి మారుతి, కోశాధికారిగోవర్ధన్‌రెడ్డి, గ్రామస్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లింగాల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: లింగాల మండల కేంద్రంలో బుధవారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలు అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. ఈసందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో శివ, ఎం మహేష్,లింగస్వామి, వెంకటేష్, అనిల్, యాదయ్య పాల్గొన్నారు.

ధన్వాడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : శివాజీ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన ధన్వాడలో బుధవారం శివాజీ శోభయాత్ర నిర్వహించారు. హిందువాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన శోభ యాత్ర గ్రామంలో ఊరు వీధులగుండా నిర్వహించారు. సంత బజార్ మెయిన్ రోడ్ చౌరస్తా నుంచి శోభయాత్ర శ్రీరంగనగర్ రోడ్డు,ఎస్సీ కాలనీ ఆపస్‌పల్లి, కంచుకోట మీదుగా శోభయాత్ర కొనసాగించారు.

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని బారంబాయి నుండి పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డి, నందు నామాజీ లు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, యువకులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి: ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి

చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, భీష్మ ఫౌండేషన్ చైర్మన్ డా.కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా దామరగిద్ద మండలం కాన్ కుర్తి గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

శివాజీ పోరాటం వల్లే హిందుత్వానికి ఊపిరి

పెద్ద రేవల్లి చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో ఎంపీ డికె అరుణ

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో కలిసి శివాజీ విగ్రహావిష్కరణ

శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎంపీ డికె అరుణ, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జై భవాని.. వీర శివాజీ నినాదాలతో హోరెత్తిన పెద్దరేవల్లి పుర వీధులు

మహబూబ్‌నగర్ బ్యూరో/ జడ్చర్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : దేశంలో హిందూ ధర్మం జీవించి ఉందంటే శివాజీ లాంటి వీరుడు ఉండబట్టే అని, హిందూ సామ్రాజ్య స్థాపన కోసం శౌర్యంతో పోరాడిన వీరుడు శివాజీ అని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని పెద్ద రేవల్లిలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో కలిసి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆరోజు మరాఠా వీరుడు అన్య మత రాజులను అడ్డుకోకుంటే ఈరోజు మనం ఇలా ఉండక పొదుమేమో అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భావి తరాలకోసం.. ఆరోజు శివాజీ పోరాటం వల్లే హిందువులుగా జీవిస్తున్నాం. ఆ విరోచిత పోరాటం, హిందుత్వాన్ని కాపాడటం కోసం శివాజీ చేసిన కృషి గురించి యువత తెలుసుకోవాలని సూచించారు. శివాజీ స్ఫూర్తితో హిందూ ధర్మ సంస్థాపన యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మనం చేసే మంచి పనులు, ప్రజా సేవే చరిత్రలో మిగిలి పోతుందన్నారు. ఆనాటి నుంచి తాను, తన కుటుంబాలు మొత్తం ప్రజా సేవలోనే ఉన్నామని గుర్తు చేశారు. మా జిల్లా, నియోజకవర్గాల

మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

అభివృద్ధే ఎంపీగా, ఎమ్మెల్యేగా మా లక్ష్యమని, అందుకోసం అవసరమైన నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకొస్తానని స్పష్టం చేశారు. దశల వారీగా అభివృద్ధి పార్లమెంట్ సభ్యురాలిగా ఎంపీ కోట కింద ఏడాదికి రూ. 5 కోట్లు వస్తాయని, ఆ నిధులను అందరికీ సరిపెట్టాలి, తనకు 7 అసెంబ్లీ లు ఉన్నాయని తెలిపారు. పరిహారం ఇవ్వాల్సిందే తాను మొన్న ఉదండాపూర్ నిర్వాసిత బాధితులను కలిసి వచ్చానని, సిఎం మన జిల్లా వారే కాబట్టి.. ఫస్ట్ ప్రయారిటీ మన వాళ్ళకే ఉండాలన్నారు. ఉదండాపూర్ రైతుల సమస్యపై ముఖ్యమంత్రి చొరవ చూపాలన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఆర్‌అండ్‌ఆర్ సమస్యలు పరిష్కారం చేయాలని, ఎమ్మెల్యే సైతం చొరవ చూపాలని,సర్వే చేయించి అర్హులు అందరికీ పరిహారం ఇవ్వాల్సిందే అని తేల్చి చెప్పారు.

మెనూ ప్రకారం వడ్డించాలి

- హన్వాడలోని మహాత్మా జ్యోతి బాపూలే గురుకులాన్ని సందర్శించిన కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః హన్వాడ మహాత్మా జ్యోతి బాపూలే తెలంగాణ బి.సి.గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ రాత్రి బస చేసిన కలెక్టర్ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం రాత్రి హన్వాడ మండలం లోని జ్యోతి బాపూలే తెలంగాణ బి.సి.గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. అక్కడే రాత్రి బస చేశారు.తొలుత విద్యార్థిని లతో కలిసి రాత్రి భోజనం చేశారు.విద్యార్థినులతో భోజనం ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు.తర్వాత కిచెన్, స్టోర్ రూం, పరిశీలించారు.కూరగాయలు స్టోర్ రూంలో పరిశీలించి ఎన్ని రోజులకు సరఫరా చేస్తున్నారు అడిగారు.రెండు రోజుల కొక సారి కూర గాయలు సరఫరా చేస్తున్నట్లు తెలిపారునాణ్యమైన తాజా కూర

వంటగదిని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

గాయలతో మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. 7వతరగతి విద్యార్థినులతో మాట్లాడారు.బాలికలు లక్ష్యం,బోధన గురించి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.డి. ఓ నర్సింహులు,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం,భూ గర్భజల వనరులశాఖ డి.డి.రమాదేవి, బి.సి. సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర,మార్కెటింగ్ అధికారిణి బాలామణి, అదనపుడి.అర్.డి.ఓ,పి.డి.డి. ముషాయిదా బేగం, తహశీల్దార్ కిష్టా నాయక్,డి.టి.వేంకటేశ్వర్లు,ఎం.పి.డి.ఓ యశోదమ్మ ఉన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన పిడిఎస్‌యూ నాయకులు

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందించాలని పిడిఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని పిహెచ్ఎస్ హైస్కూల్ లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ నాయకులు గౌస్, వెంకటేష్ మాట్లాడుతూ విద్య రంగాన్ని బలోపేతం చేస్తామని ప్రభుత్వాంలోకివచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగని పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న పిహెచ్ఎస్ హైస్కూల్ ఇప్పటికీ ప్రైవేట్ బిల్డింగ్ లో రేకుల కింద పాటలు బోధించే పరిస్థితి ఉంది. దాని వల్ల విద్యార్థులుచాలా ఇబ్బందులు ఏదుర్కొంటున్నారు అన్నారు. కాబట్టి దానికి వెంటనే ప్రభుత్వ భవనం ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలన్నారు. అలాగే ఆ స్కూల్ లో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. అంతేకాకుండా భోజనంలో నాణ్యత పాటించడం లేదన్నారు. వంట వర్కర్లను ప్రశ్నించగా నాకు బిల్లులు రావడం లేదు అని చెప్తారన్నారు. ఒకపక్క బిల్లులన్నీ క్లియర్ చేశామని ప్రభుత్వం చెప్పుకొస్తుందన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

మరి ఇది ప్రభుత్వలోపమా లేక వర్కర్స్ లోపమా అర్థం కావడం లేదని అన్నారు. నాణ్యత లేని భోజనం కారణంగా విద్యార్థులకు సతమతమవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకొని ఆ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఒకవేళ లేని పక్షాన పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు మహిపాల్, సురేష్, సాగర్, గణేష్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

మండల కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నవాబుపేట, ఫిబ్రవరి19 ప్రభాతవార్త: మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయంలో పరిశీలించి ఆరు గ్యారెంటీల పథకాల లబ్ధికోసం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తులలో ఉన్న లోపాలను సరిదిద్ది ఆన్లైన్ నమోదు చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తులనమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రజాపాలన దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో ధరణి మోడ్యూల్‌లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారం,రిజిష్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ ఆర్ఐ గాయత్రి మండల రెవెన్యూ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేటలో రక్తదాన శిబిరం

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. మదన్మోహన్ రెడ్డి, యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని యువకులకు తెలియజేశారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒకరు నడుచుకోవాలి అన్నారు. శిబిరంలో భాగంగా 50 యూనిట్స్ బ్లడ్ అందజేయడం జరిగింది అన్నారు. రక్తదానం చేసిన యువకుల్ని అభినందించారు.రక్తదానం ప్రాణదానమని,ప్రతినిత్యం ఎంతోమంది గర్భిణీ స్త్రీలు రక్తహీనత కలిగిన వ్యక్తులు దయాలసిస్ క్యాన్సర్, తల సేమియా, డెంగ